GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 30 -05-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# ముగింపు దశలో ధాన్యం కొనుగోళ్లు

జిల్లాలో యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లు ముగింపు దశకు చేరుకున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు ధాన్యం కొనుగోళ్లలో జగిత్యాల జిల్లా మూడో స్థానంలో నిలిచింది. ఇప్పటికే జిల్లాలో 284 కేంద్రాలు వంద శాతం కొనుగోళ్లు పూర్తి చేసి మూతపడ్డాయి. వారం రోజుల్లో ధాన్యం సేకరణ పూర్తి చేయడానికి అధికారులు సన్నద్ధం అవుతున్నారు. జిల్లాలో 4.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వస్తాయని అధికారులు అంచనా వేయగా జిల్లాలో ఇప్పటి వరకు 4.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించారు. వాతావరణ పరిస్థితులతో దిగుబడులు తగ్గడంతో ధాన్యం అంచనా మేరకు కొనుగోలు కేంద్రాలకు రాలేదు.

2లో

జగిత్యాల, (క్రైమ్ మిర్రర్):

## మాడుగులపల్లి చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.

**నల్లగొండ ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** జిల్లాలోని మాడ్గులపల్లి చెక్ పోస్ట్ ను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న బక్రీద్ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి, జిల్లాలో ప్రత్యేక చెక్ పోస్ట్ ల ఏర్పాటు చేసామన్నారు.. పశువుల అక్రమ రవాణా నివారణకు అప్రమత్తంగా ఉండాలనీ ఆయన సిబ్బందినీ ఆదేశించారు.. విధుల్లో అప్రమత్తంగా ఉంటూ, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు.. జిల్లా పరిధిలోని చెక్ పోస్టుల వద్ద 24 గంటలు పోలీసు సిబ్బంది పర్యవేక్షిస్తూ, ప్రతి వాహనాన్ని తనిఖీలు చెయ్యాలన్నారు.. ఎవరైనా చట్టవిరుద్ధంగా పశువులను అక్రమ రవాణా చేయడానికి ప్రయత్నిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.. పశువుల క్రయ విక్రయాలు జరిపే రైతులు, వ్యాపారులు సంబంధిత గ్రామ పంచాయతీ కానీ మునిసిపల్ అధికారులచే ధృవీకరించబడిన రశీదులను తప్పనిసరిగా కలిగి ఉండాలని ఆయన సూచించారు.



## నేడు కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి



**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య**

**భువనగిరి, మే 29(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, చట్ట పరిరక్షణ కోసం నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య పిలుపునిచ్చారు. గురువారం భువనగిరి మండల పరిధిలోని ముస్త్యాలపల్లి గ్రామంలో ధర్నాను జయప్రదం చేయాలని కూలీలతో కలిసి కరపత్రమును ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అంజయ్య పాల్గొని మాట్లాడుతూ సంవత్సరానికి 200 వందల రోజుల పని దినాల కోసం, రోజు కూలీ ఆరువందల కోసం, చట్టంలో ఉన్న హామీలు అన్ని అమలు చేయాలని, వేతనాలు వారం వారం ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రేపు అనగా 30వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలు ఉపాధి హామీ కార్మికులు, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేసి చట్టాన్ని పరిరక్షించుకోవాలని అంజయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కల్లెం లక్ష్మీనరసయ్య, వ్యవసాయ కూలీలు బోడ అంజయ్య, గంటెపాక బాలయ్య, పసునాది కిష్టయ్య, బోడ ఉపేంద్ర, గంటపాక అంజమ్మ, పసనాది లక్ష్మి, చిట్యాల యాదమ్మ, పసనాది లావణ్య, సురపంగా రేణుక, వడ్డే ఆగమ్మ, గడ్డం జయమ్మ, పసునాది మనమ్మ, పల్లపు లక్ష్మి, కల్లెం సోలేమాన్ తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ పోలీస్ హెచ్ఎమ్డీఏ సంయుక్త సమావేశం



**శేరిలింగంపల్లి, (క్రైమ్ మిర్రర్):** రానున్న వర్షాకాలం, ట్రాఫిక్ సమస్యలపై సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ డాక్టర్ గజరావు భూపాల్, ఐపీఎస్, హెచ్ఎమ్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్, హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, ఐఏఎస్ ఇతర అధికారులు గురువారం సైబరాబాద్ సీపీ ఆఫీసులో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు, హెచ్ఎమ్డీఏ అధికారులు పాల్గొని, ముఖ్యంగా ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) పరిధిలో వర్షాకాలంలో రవాణా సమస్యలు, ట్రాఫిక్ నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై చర్చించుకున్నారు. ఈ సమావేశంలో చర్చించన ముఖ్య అంశాలు ముఖ్యమైన జంక్షన్లలో ట్రాఫిక్ సమస్యలను అధిగమించడానికి అండర్పాస్ లు, ఫ్లైవోవర్లు, పాదచారుల కోసం ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలన్నారు. ఓఆర్ఆర్ లో ప్రధాన ట్రాఫిక్ బాటిల్నెక్ ప్రాంతాలను గుర్తించి, ఆ ప్రాంతాల పరిశీలనకు ఆదేశాలిచ్చారు. నిర్దేశిత ట్రాఫిక్ మేనేజ్మెంట్ వ్యూహాలపై చర్చించారు. పాద చారులు, ద్విచక్ర వాహన డ్రైవర్ల రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రత్యేక సర్వీస్ రోడ్లను, ప్రత్యేక పాదచారి మార్గాలను ఏర్పాటు చేయాలన్నారు. ఓఆర్ఆర్ లో ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తున్న బ్లాక్ స్పాట్లను గుర్తించి, తక్షణమే పరిష్కరించాలన్నారు. టి జి పి ఏ, నార్సింగి రోటరీలు, పివిఎన్ఆర్ ఎక్స్ ప్రెస్వే వంటి కీలక రహదారులపై సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. రహదారులు అభివృద్ధి, పాదచారుల నడక మార్గ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నిర్ణయించారు. ట్రాఫిక్ సమస్యకు కారణమయ్యే డ్రైనేజ్ పనులు, రోడ్డు మరమ్మత్తులను తక్షణమే పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో హెచ్ఎమ్డీఏ కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, హెచ్ జి ఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ పరమ్ జ్యోతి, హెచ్ఎమ్డీఏ చీఫ్ ఇంజినీర్ రవీందర్, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ, శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం, మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట్ రెడ్డి, ఇతర ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్లు, ఇతర హెచ్ఎమ్డీఏ అధికారులు పాల్గొన్నారు.

# డాక్టర్ నిర్లక్ష్యంతో.. నిండు ప్రాణం

**చేవెళ్ల ప్రజా వైద్యశాలలో ఘటన**

**డాక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతుని కుమారుడు డిమాండ్**

పెద్దల సమక్షంలో ఏడు లక్షలకు ఒప్పందం?



**చేవెళ్ల జ** డాక్టర్ నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలికొన్న ఘటన చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని ప్రజా వైద్యశాల(నర్సింగ్ హోమ్) లో గురువారం జరిగింది. డాక్టర్ నిర్లక్ష్య వైద్యం వల్లే తమ తండ్రి మరణించాడని కుటుంబ సభ్యులు బంధువులు ఆందోళనకు దిగారు. వివరాల్లోకెళ్తే చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని కేసారం గ్రామానికి చెందిన కళ్లెంల నర్సింలు తండ్రి రాములు వయసు 50 సంవత్సరాలు వృత్తి వ్యవసాయం. గత ఆరు నెలల నుంచి బొడ్డు పైన కంతి రావడంతో బాధపడుతున్నాడని పట్నం మహేందర్ రెడ్డి, నర్సింగ్ హోమ్ లో చూయించగా 28వ తేదీన నర్సింగ్ హోమ్ డాక్టర్ విజయ్ ఆపరేషన్ చేస్తానని మధ్యాహ్నం ఒకటి గంటలకు అడ్మిట్ చేసుకొని సాయంత్రం నాలుగు గంటలకు ఆపరేషన్ థియేటర్లోకి తీసుకెళ్లి గంటసేపు ఆపరేషన్ చేసి తీసుకువచ్చారన్నారు. 29వ తేదీన ఉదయం 11 గంటలకు తన తండ్రికి నోరు ఎండిపోతుందని కుమారుడు చెప్పడంతో డాక్టర్ మౌత్ వాష్ చేయించమని చెప్పగా తన తండ్రికి లేవడానికి వీలు కావడం లేదని డాక్టర్కు తెలిపారు డాక్టర్ సెలైన్ ఎక్కించగా తన తండ్రికి గ్లూకోజ్ ఎక్కడం లేదని తన కుమారులు డాక్టర్ మరోసారి తెలిపాడు. అతను నిర్లక్ష్యంగా గ్లూకోజ్ బాటిల్ సరిగా లేదని తెలిపాడని కుమారుడు అట్టి ఆసుపత్రిలో వైద్యం సరిగా జరగట్లేదని డాక్టర్ నిర్లక్ష్యపు వైద్యం చేస్తున్నాడని గమనించి చేవెళ్లలోని పట్నం మహేందర్ రెడ్డి ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే తన తండ్రి చనిపోయాడని అక్కడ డాక్టర్లు తెలిపారు. తన తండ్రికి నిర్లక్ష్యపు వైద్యం చేసిన డాక్టర్ విజయ్ కుమార్ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అతనిపై చట్టపరమైన చర్యలు మృతుని కుమారుడు శ్రీకాంత్ పోలీసు వారిని కోరారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.ప్రాణం ఖరీదు 7 లక్షలు వెలకట్టినట్టు సమాచారం.

# ముగింపు దశలో ధాన్యం కొనుగోళ్లు

2024 యాసంగిలో జగిత్యాల జిల్లా వ్యాప్తంగా 3.10 లక్షల ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారు. ఇందుకు గాను జిల్లాలో 4.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందన్న తొలుత అంచనా వేశారు. ఈ మేరకు జిల్లా ఇందిరాకాంతి పథం, సహకార, మార్కెటింగ్, మెప్మా తదితర శాఖల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఏప్రిల్ నుంచి కేంద్రాలను ప్రారంభించి కొనుగోలు జరుపుతున్నారు. దిగుబడులు తగ్గడం వల్ల కేవలం 4.50 లక్షల మెట్రిక్ టన్నుల వరకే ధాన్యం కేంద్రాలకు రానున్నట్లు ప్రస్తుతం గుర్తించారు.దజిల్లా వ్యాప్తంగా 428 కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు జరుపుతున్నారు. ఇందులో ఐకేపీ ఆధ్వర్యంలో 137 కేంద్రాలు, పీఏసీఎస్ ఆధ్వర్యంలో 120 కేంద్రాలను, మెప్మా ఆధ్వర్యంలో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. జిల్లాలో ఇప్పటి వరకు 72,193 మంది రైతుల వద్ద నుంచి రూ.1,010.43 కోట్ల విలువ గల 4,35,531 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇందులో రూ.950.69 కోట్ల విలువ గల 4,09,781.440 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లను ట్యాబ్ల్లో అప్లోడ్ చేశారు. రూ.893.71 కోట్ల విలువ గల 3,85,220 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని లారీల్లో లోడ్ చేసి గానుగాడించడం కోసం మిల్లర్లకు పంపగా ట్రక్షీట్ జనరేట్ అయింది. ఇందుకు గాను 69,190 మంది రైతులకు చెందిన 3,85,220 మెట్రిక్ టన్నులకు సంబంధించిన రూ.893.71 కోట్ల డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేశారు.



## ఘనంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ దంపతుల వివాహా మహోత్సవ వేడుకలు

**కూకట్ పల్లి, (క్రైమ్ మిర్రర్):** శేరిలింగంపల్లి నియోజకవర్గం పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, సతీమణి శ్యామలాదేవి ఆదర్శ దంపతుల 40 సంవత్సర వివాహ వార్షికోత్సవం సందర్భముగా సంజీవరెడ్డి ఆధ్వర్యంలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి, శివసాగర్, చంద్రమౌళి, సాగర్, సంపత్, లక్ష్మి నరసయ్య, శ్రీనివాస్ రెడ్డి, మల్లయ్య, చంద్రమౌళి తదితరులు ఎమ్మెల్యే దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో సంజీవరెడ్డి, పురంధర్ రెడ్డి ఆదర్శ దంపతులకు అష్ట ఐశ్వర్యాలతో ఆరోగ్యాలతో నిండు నూరేళ్లు ఆరోగ్యంగా చిరునవ్వుతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుడికి సన్మానం



**చేవెళ్ల (క్రైమ్ మిర్రర్):** వికారాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షుడిగా నియమితులైన కొప్పుల రాజశేఖర్ రెడ్డిని రాష్ట్ర బిజెపి ఎండోమెంట్ సెల్ (ధార్మిక పరిషత్) సభ్యుడు కేశపల్లి వెంకట్ రాం రెడ్డి ఘనంగా సన్మానించారు. గురువారం వికారాబాద్ లో ఏర్పాటు చేసిన సన్మాన సభ కార్యక్రమానికి ఆయన ఎండోమెంట్ సెల్ రాష్ట్ర నాయకులతో, కార్యకర్తలతో కలిసి పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకట్ రాంరెడ్డి మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ పటిష్టతకు కృషి చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందనేందుకు కొప్పుల రాజశేఖర్ రెడ్డి ప్రత్యక్ష సాక్షి అన్నారు. పార్టీ ఆయన సేవలను గుర్తంచి జిల్లా అధ్యక్ష పదవిని అప్పగించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ నాయకులు అన్నవుజ్జిలా సూర్య ప్రకాష్, నిరంజన్ దేశ్య, పరమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై గుంతలు పూడ్చిన ట్రాఫిక్ సీఐ

**- వాహనదారులకు స్వల్ప ఊరట**

**చేవెళ్ల (క్రైమ్ మిర్రర్):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారి కెజీఆర్ ఫంక్షన్ హాల్ ప్రక్కన గుంతలు ఏర్పడి నిత్యం ప్రమాదాలకు వాహన దారులు గురవుతున్నారు. వాహనదారుల ఇబ్బందిని చూసి చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం తన సిబ్బందితో కలిసి హైవేపై గుంతలను కంకర మట్టితో పూడ్చి వేయించారు. దీనితో కొంతవరకు వాహనదారులకు స్వల్ప ఊరట లభిస్తుంది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... వర్షాలతో రోడ్డు దెబ్బ తిన్నాయని వాహనదారులు గుంతలు చూసి జాగ్రత్తగా డ్రైవ్ చేయాలని సూచించారు. రోడ్డుపై నడిచేటప్పుడు వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధన పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో గురువారం కల్వకుర్తి, వెల్దండ, చారకొండ మండలాలకు చెందిన రైతులకు 50 ట్రాన్స్ఫార్మర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ అందించాలని లక్ష్యంతో రైతులకు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులకు వ్యవసాయానికి నిరంతర విద్యుత్ ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని అధికారులను సూచించారు. నియోజకవర్గంలో లో వోల్టేజ్ సమస్య లేకుండా అవసరమున్న చోట నూతనంగా సబ్స్టేషన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లతో పాటు సాగుకు అవసరమైన డ్రిప్ స్పింకర్లు రాయితీపై అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.



వ్యవసాయ యాంత్రికంలో భాగంగా సబ్సిడీపై యంత్ర పనిముట్లు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు బాలాజీ సింగ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్లు ఆనంద్ కుమార్, సుదర్శన్ రెడ్డి, నాయకులు అశోక్ రెడ్డి, సంజీవ్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, వివిధ మండలాలకు చెందిన నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్‌ఫోన్స్ అప్పగించిన నవాబ్ పేట ఎస్సై అరుణ్ కుమార్....!

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ఎవరైనా తమ సెల్‌ఫోన్ పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని నవాబ్ పేట్ ఎస్సై అరుణ్ కుమార్ అన్నారు.వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ లో బాల్ రెడ్డి గూడెం గ్రామానికి చెందిన సునీత,ఆర్కతల గ్రామానికి చెందిన పవన్ తమ చరవాణిలు (ఫోన్)లు వివిధ ప్రాంతాల్లో పోయయని గత కొన్ని రోజుల క్రితం నవాబుపేట్ పిఎస్ లో దరఖాస్తు చేయగా నవాబ్ పేట్ ఎస్సై అరుణ్ కుమార్,సిబ్బంది సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్లను రికవరీ చేసి గురువారం బాధితులకి ఎస్సై అరుణ్ కుమార్ అప్పగించారు.తమ మొబైల్స్ కనిపెట్టి పట్టుకుని తిరిగి ఇచ్చిన నవాబ్ పేట్ పోలీసులకు బాధితులు కృతజ్ఞతలు తెలియజేశాడు.ఈ సందర్భంగా ఎస్సై అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఎవరైనా తమ సెల్ ఫోన్ పోగొట్టుకున్నచో అట్టి ఫోన్ వివరాలు సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకుంటే




ఫోన్ ట్రేస్ చేసి తిరిగి పొందే అవకాశం ఉందని అన్నారు.ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.ఎవరికైనా విలువైన వస్తువులు, మొబైల్ ఫోన్స్ దొరికితే పోలీస్ స్టేషన్ లో అప్పగించాలని సూచించారు.అలా దొరికిన వస్తువులు తమ వద్ద పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని తెలిపారు.

# కాంగ్రెస్ పాలనలోనే నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు...!

- ఎత్త్ త్ రాజ్ పల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నియామకం పత్రాలు పంపిణీ..!
- ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ అందుతున్న సంక్షేమ పథకాలు...!
- కాంగ్రెస్ పార్టీ నవాబుపేట మండల ఉపాధ్యక్షులు మీనేపల్లి శివప్రసాద్...!

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని,మహిళలకు అందించే సంక్షేమ పథకాలు మాటలకే పరిమితం కాకుండా చేతల్లో చూపిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నవాబుపేట మండల ఉపాధ్యక్షులు మీనేపల్లి శివప్రసాద్ అన్నారు.గురువారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట మండలం ఎత్త్ రాజ్ పల్లి గ్రామపంచాయతీ ఆవరణలో పంచాయతీ కార్యదర్శి నర్సింలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులతో కలిసి కాంగ్రెస్ పార్టీ నవాబుపేట మండల ఉపాధ్యక్షులు మీనేపల్లి శివప్రసాద్ ఇందిరమ్మ ఇండ్ల నియామక పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న ఇళ్లు లేని ప్రతీ ఒక్కరికి మంజూరు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క పేద కుటుంబానికి ఇల్లు అందలేదని, కేవలం కాంగ్రెస్ పాలనలోనే



నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని చెప్పారు.ప్రభుత్వంపై తప్పుడు విమర్శలు చేసిన వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చెంప్పపెట్టు లాంటిదని వ్యాఖ్యనిచ్చారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామస్తులు, లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ బాటలో బీసీ చైతన్య పరంపర – వర్ధన్నపేటలో మాస్ కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్, వర్ధన్నపేట:** హనుమకొండ జిల్లా వర్ధన్నపేటలో బీసీ చైతన్య కోసం "గ్రామ బాట" కార్యక్రమాన్ని మన ఆలోచన సాధన సమితి (మాస్) వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు ఆధ్వర్యంలో గురువారం పర్యటన జరిగింది. కార్యక్రమంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే పన్నాల శ్రీరాములు గారితో పాటు, బీసీ ఉద్యమకారులు పసుల రవి, స్నేహలత, రమాదేవి, శ్రీదేవి, రజినీకాంత్ యాదవ్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు. బీసీ మేధావులు, విద్యావేత్తలతో ముఖాముఖి చర్చలు నిర్వహించగా, ఇందులో దొంత ఆనందం, ఆవుల వెంకట్ యాదవ్, పెద్దపురా బ్రహ్మయ్య రజక వంటి ప్రముఖులు కూడా పాల్గొన్నారు. బీసీల హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం, సామాజిక న్యాయం వంటి అంశాలపై చర్చలు జరగడం గమనార్హం.

# రైతు రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రతి రైతు పాల్గొనాలి



**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా :** గుండాల మండలంలోని సీతారాంపురం గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు రిజిస్ట్రేషన్ ప్రక్రియ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ ప్రారంభించి మాట్లాడుతూ పట్టేదారు పాసుబుక్కు కలిగి ఉన్న ప్రతి రైతు తమ తమ గ్రామాలకు అనుబంధం ఉన్న రైతు వేదికల వద్ద వ్యవసాయ అధికారిని కలిసి తమ పేరును నమోదు చేయించుకోవాలని అన్నారు. ప్రస్తుతం సీతారాంపురం గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద ఈ ప్రక్రియను మొదలు పెట్టామని రైతులందరూ సహకరించి సకాలంలో తమ వివరాలు నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు రాంసింగ్, శ్రీశైలం క్రాంతి కుమార్, శ్వేత సోమప్ప, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన టాస్క్ ఫోర్స్ బృందాలు



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి** కల్వకుర్తి పట్టణం లోని పలు ఎరువుల దుకాణాలు, వ్యవసాయ డీలర్స్ షాపు లలో టాస్క్ ఫోర్స్ బృందాలు కల్వకుర్తి సాయి మాధవరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్యాకెట్లలో ఉన్న విత్తనాలను మాత్రమే కొనుగోలు చేసి రైతులు వాటి రసీదులను భద్రపరుచుకోవాలని సూచించారు. లైసెన్స్ గల ఎరువుల విత్తనాల దుకాణదారుల నుంచి మాత్రమే రైతులు విత్తనాలు ఎరువులు కొనుగోలు చేయాలని చెప్పారు. నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి రైతులు నష్టపోవద్దని ఈ సందర్భంగా వారు రైతులకు సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సురేష్ తదితరులు ఉన్నారు.

# నేడు కాంగ్రెస్ ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశం

కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల కేంద్రంలోని ఎంబీఏ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ ముఖ్య నాయకుల, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో "జై భీమ్ జై బాపు జై సంవిధాన్" అభియాన్ కార్యక్రమంతో పాటు బ్లాక్ కాంగ్రెస్ నూతన కార్యవర్గ నియామకాల స్వీకరణలు జరుగుతాయని తెలిపారు. ఈ విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ సిడబ్ల్యూసీ సభ్యులు చల్లా వంశీ చంద్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ఇంఛార్జులు స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి, ధారా సింగ్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ డీసీసీ నర్సింహా రెడ్డి తదితరులు హాజరవుతారని పేద మండలాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.

# నాలా పూడికతీత పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ మేకల సునీతరామ్ యాదవ్

పూడిక తీత పనులకు 27లక్షల రూపాయలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే మర్రి

**క్రైమ్ మిర్రర్, మల్కాజ్ గిరి::** వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో నాలా పూడికతీత పనులకు మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి 27 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించినట్లు గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్ తెలిపారు. మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం హనుమాన్ పేట్, జ్యోతి నగర్ ప్రాంతాలలో నాలాలలో పేరుకుపోయిన పూడికతీత పనులను కార్పొరేటర్ సర్కిల్ ఏఈ దివ్య జ్యోతి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాలాలలో పేరుకు పై ఉన్న వ్యర్థాలతోపాటు పూడికతీతను సకాలంలో తొలగించి వర్షపు నీరు సజావుగా వెళ్లిపోవడానికి అధికారులు సిబ్బంది వెంటనే చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్, బైరు అనిల్, సిద్ధిరాములు మర్రి శీను, వాసుదేవరావు, హబీబ్ వర్క్ ఇన్స్పెక్టర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ మండల కార్యదర్శిగా హనుమంతరావు ఎన్నిక

సహాయకార్యదర్శిగా రాజేశ్వరరావు

**కోదాడ మే 29 క్రైమ్ మిర్రర్:** కోదాడ పట్టణంలో స్థానిక సిపిఐ కార్యాలయంలో పోతురాజు సత్యనారాయణ అధ్యక్షతన గురువారం నాలుగవ సిపిఐ మండల మహాసభను నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శిగా బత్తినేని హనుమంతరావు సహాయ కార్యదర్శిగా పోతురాజు రాజేశ్వరరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ ,గ్రామాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు , కోదాడ మండలంలో కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి నాయకుల పూర్తి సహాయ సహకారాలతో బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు వీరితోపాటు ఏడుగురు సభ్యుల మండల కార్యవర్గం బత్తినేని హనుమంతరావు, పోతురాజు రాజేశ్వరరావు, బొల్లు ప్రసాదు, మాతంగి ప్రసాదు , కొండా కోటేశ్వరరావు ,కంబాల స్వామి, పస్తం సుందరయ్య ,గోసు నగేష్ మధ్యాన్నపు హైమావతి ఆహ్వాన కమిటీ సభ్యులుగా గొట్టెముక్కల కోటి నారాయణ, పోతురాజు సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు



# ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్ తోనే సాధ్యం

జైహింద్ ర్యాలీకి భారీగా తరలి వెళ్లిన కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



**క్రైమ్ మిర్రర్, మల్కాజ్ గిరి:** ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్ తోనే సాధ్యమని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం జైహింద్ ర్యాలీ డివిజన్లో ఘనంగా నిర్వహించారు. అనంతరం బాచుపల్లి రోడ్డులో జరగనున్న సభకు ఈస్ట్ ఆనంద్ డివిజన్ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు వివిఎస్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ నుండి కేజీఆర్ కన్వెన్షన్ జరగబోయే జైహింద్ ర్యాలీ అనంతరం బాచుపల్లి కోలన్ గోపాల్ రెడ్డి కన్వెన్షన్ లో ఏర్పాటుచేసిన భారీ సభకు భారీ ర్యాలీ గా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, నహీం ఖాన్, బ్రమ్మయ్య,నాగేష్,శంకర్ రావు,రోజా రమణి,కవిత, నరసింహారెడ్డి, చారి, రాము, ఉదయ్ కుమార్,మొసిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరను పెంచిన కేంద్రం

ఖరీఫ్ సీజన్ 14 పంటలకు కనీస మద్దతు ధరను పెంచడం హర్షణీయం

చౌటుప్పల్ మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ నేత

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** కేంద్ర ప్రభుత్వం 2025-26 ఖరీఫ్ సీజన్కు 14 పంటల కనీస మద్దతు ధరను పెంచింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన బుధవారం ఢిల్లీలో సమావేశమైన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఈ మేరకు నిర్ణయం తీసుకొంది. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ నేత ఆధ్వర్యంలో 14 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలను పెంచడం హర్షణీయమని కేంద్ర ప్రభుత్వానికి, భారత ప్రధాని మంత్రి నరేంద్రమోదీ కి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... పంటల కనీస మద్దతు ధరల పెంపు వివరాలు: 1)వరి: క్వింటాల్కు 69 పెంపు, 2)జొన్నలు: 328 పెంపు, 3)సజ్జలు: 150 పెంపు, 4)రాగులు: 596 పెంపు, 5)వేరుశెనగ: 480 పెంపు, 6)మొక్కజొన్న: 175 పెంపు, 7)కందిపప్పు: 450 పెంపు, 8)పెసర్లు: 86 పెంపు, 9)మినుములు: 400 పెంపు, 10)పొద్దుతిరుగుడు: ?441 పెంపు, 11)సోయాబీన్: 436 పెంపు, 12)కుసుములు: ?579 పెంపు, 13)ఒలిసెలు: ?820 పెంపు, 14)పత్తి క్వింటాల్కు 589 రూపాయలుగా కేంద్ర ప్రభుత్వం పెంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ నేత, మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, రమనగోని శంకర్, గుజ్జుల సురేందర్ రెడ్డి, చినుకుని మల్లేష్ యాదవ్, ఆలె చిరంజీవి, ఊడుగు వెంకటేశం గౌడ్, రిక్కల సుధాకర్ రెడ్డి, కట్ట కృష్ణ, పబ్బతి శేఖర్ గౌడ్, దిండు భాస్కర్, తోకల సాయి, బుడ్డ సురేష్, బర్మా నాగరాణి, కాసుల వెంకటేశం, వనం ధనంజయ, కడారి ఐలయ్య యాదవ్, పబ్బు వంశీ గౌడ్, అల్మాస్పేట గౌతం, అమృతం దశరథ, కడవేరు పాండు, , పాలెం అశోక్ గౌడ్, గుండెబోయిన వేణు యాదవ్, పర్నే గాయత్రి రెడ్డి, గోపనబోయిన లింగస్వామి యాదవ్, ఒగరంటి భాను గౌడ్, మలిగే రవి, కంచర్ల వెంకట్ రెడ్డి, బడుగు ధనుంజయ, పోలోజు భాస్కరాచారి, పర్ని శేఖర్ రెడ్డి, వనం హరికృష్ణ, బాతరాజు లింగస్వామి, బొడ్డు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.







## కుర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన పిట్లం మండలం ఎంపీవో నాగరాజు

**పిట్లం క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా పిట్లం మండలం కుర్తి గ్రామంలో గురువారం పిట్లం మండల ఎంపిఓ నాగరాజు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఆదేశాలతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని కుర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంబిగే హనుమాన్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అడ్వకేట్ రామ్ రెడ్డి, గ్రామ పంచాయతీ సెక్రటరీ విజయ, రాంపూర్(కలన్)గ్రామ పంచాయతీ సెక్రటరీ భాస్కర్, కుర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, ప్రభుశెట్టి సంతోష్, సురేష్ రెడ్డి, పెద్ద గంగారాం, విట్టబోయిన దత్తు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పత్రికా విలేకరిని బెదిరించిన డి సి హెచ్ పై కఠిన చర్యలు తీసుకోవాలి...

- ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ దేవరకొండ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు వినతి...



**దేవరకొండ టౌన్ మే 29 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి..** వాస్తవాలు ప్రచురించినందుకు పత్రిక విలేకరులపై బెదిరింపులకు పాల్పడుతున్న డి సి హెచ్ పై చర్యలు తీసుకోవాలని ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ దేవరకొండ అధ్యక్షులు వైయస్. కరుణాకర్ ఎమ్మెల్యే బాలునాయక్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైయస్. కరుణాకర్ మాట్లాడుతూ...ప్రవేట్ క్లినిక్ లకే పరిమితమైన ప్రభుత్వ వైద్యులపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కు కోరినారు. అదేవిదంగా దేవరకొండ ఏరియా ప్రభుత్వా ఆసుపత్రిలో సమయాపాలన పాటించని డాక్టర్ల పైన చర్యలు తీసుకోవాలని ఒక పత్రికలో వార్త రాయడంపై జర్నలిస్టులకు డి సి హెచ్ జిల్లా అధికారి మాతృనాయక్ ఫోన్ చేసి కేసులు పెడతాంఅని భయపాంత్రులకు గురి చేస్తున్నారు. కావున వెంటనే డి సి హెచ్ పైన మరియు సమయపాలన పాటించని డాక్టర్ల పైన వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ దేవరకొండ తరుపున ఎమ్మెల్యే బాలు నాయక్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్నటువంటి వైద్యులు ఎక్కువ వాళ్ళ ప్రవేట్ క్లినిక్ లకే టైం కేటాయించడం జరుగుతుంది అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి టైం కేటాయించడం లేదు... వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి వాళ్ళ మీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. డిసిహెచ్ పైన వెంటనే చర్యలు తీసుకోవాలని జర్నలిస్టుల సంఘాల ఆలోచన అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ దేవరకొండ సభ్యులు పాల్గున్నారు.

# “రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు”

- తోటపల్లిలో అన్నదాతలకు అవగాహన కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ కళాశాల పాలెం శాస్త్రవేత్తలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు” అనే అంశంపై గురువారం మండల పరిధిలోని తోటపల్లి గ్రామ రైతు వేదికలో అన్నదాతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పచ్చి రొట్టెలు పెంచి కలియ దున్నడం, యూరియా వాడకం తగ్గించడం, తక్కువ కాల పరిమితి పంటలు పండించడం, వాతావరణానికి అనుకూలంగా పంట మార్పిడి చేయడం, శిలీంద్ర నాశినిలు, జీవ ఎవరూలు వాటి వాడకంపై అవగాహన కల్పించారు. రైతులు పంట మార్పిడి, పచ్చి రొట్టె ఎరువులు వాడటం వల్ల నేల సారవంతంగా మారుతుందని, పురుగులు, తెగుళ్ల వృద్ధి తగ్గుతుందని చెప్పారు. అలాగే పంట నష్టం జరిగినప్పుడు ప్రభుత్వ సహాయం పొందడానికి ఎరువులు విత్తనాలు కొనుగోలు రసీదులను భద్రపరుచుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎంఎం కడ సిద్ధప్ప సూచించారు. ఎరువుల వాడకం తగ్గించడం పంట మార్పిడి గురించి వాటి వలన కలిగే ఉపయోగాల గురించి పరమేష్, సంపత్ రైతులకు వివరించారు. అంతర పంటల వలన కలిగే ప్రయోజనాల గురించి పవన్ కుమార్ రైతులకు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, శ్రీను, వ్యవసాయ విద్యార్థులు శోభారాణి, మౌనిక, జయప్రకాష్ రాఘేష్ తదితరులు పాల్గొన్నారు.





# రైతుల పై భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం సబ్సిడీ పై విత్తనాలు పంపిణీ...!

- నవాబుపేటలో జిలుగ విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే...!
- రాయితీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి...!
- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య...!

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ప్రభుత్వం సబ్సిడీ పై అందిస్తున్న జిలుగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా నవాబుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారిని జ్యోతి జిలుగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని రైతులకు జిలుగ విత్తనాలు పంపిణీ చేసి మాట్లాడారు. రైతుల పై భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలుఎరువులు అందిస్తుందన్నారు. ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ జీలుగ పంట వలన భూమి భౌతిక స్థితి మెరుగుపడి నేలకు నీటిని, పోషకాలను నిలుపుకునే సామర్థ్యం పెరుగుతుందని రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పారు. ఒక బస్తా జీలుగు రెండు నుంచి మూడు ఎకరాలకు సరిపోతుందని తెలిపారు. జిలుగు వాడడం వలన ఎకరానికి ఒక బస్తా యూరియా భారం రైతుకు తగ్గుతుంది అన్నారు. జీలుగు విత్తనాలు అవసరమైన రైతులు తమ భూమి పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను తీసుకువచ్చి రాయితీ విత్తనాలను పొందాలని తెలియజేశారు. అనంతరం నవాబుపేట గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు లబ్ధిదారులకు నియామక పత్రాన్ని అందజేసి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రామ్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్, ఎంపీడీవో అనురాధ,



డిప్యూటీ తహసీల్దార్ శ్రీలత, ఎంపీఓ విజయ్ కుమార్, ఏఎంసీ డైరెక్టర్స్ నరసింహారెడ్డి, ఖదీర్, రాజశేఖర్ రెడ్డి, వెంకటేష్, పంచాయతీ కార్యదర్శిని నవనీత, ఎఎఓలు రమాదేవి, ఆదిల్, మల్లేష్, పవన్, నాయకులు ప్రభాకర్, తిరుపతి రెడ్డి రాములు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్లమ్మ బోనాల సంబరాలు

- బోనమెత్తిన ప్రియదర్శిని మేడి

**చిట్యాల క్రైమ్ మిర్రర్ :** చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలో ఎల్లమ్మ పండుగ ను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రజలందరూ బోనాల సమర్పించి సంబరాలు చేసుకున్నారు. ఈ బోనాల పండుగ సందర్భంగా రీషారియా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియదర్శిని మేడి గ్రామ ప్రజలతో కలిసి బోనమెత్తి గ్రామంలోని ఆడపడుచులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ప్రియదర్శిని మేడి మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ దపడుచులందరూ , ప్రజలు, కుటుంబాలన్నీ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ ఎల్లమ్మ తల్లికి బోనం సమర్పించామని అన్నారు.




# సాగులో కృత్రిమ మేధస్సు రైతుకు సహాయపడేనా?





**అనంతపూర్, మే 29(క్రైమ్ మిర్రర్)** మన దేశ స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయం మూల స్తంభం. ఇది కోట్లాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనాధారంగా మారింది. అయినప్పటికీ, వ్యవసాయం ఇప్పటికీ ఆశలతో నిండిన జూదంలా మిగిలిపోయింది. అతివృష్టి, అనావృష్టి ,మారిన వాతావరణ పరిస్థితులు, ధరల అస్థిరత, నాణ్యమైన విత్తనాలు లేకపోవడం, మార్కెట్ సమాచారం కొరత వంటి అనేక సమస్యలు రైతు భవితవ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేస్తున్నాయి. ఈ సంక్లిష్ట పరిస్థితుల్లో కృత్రిమ మేధస్సు (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ %-% ఏ ఐ) రూపంలో కొత్త ఆశాకిరణం వ్యవసాయ రంగంలో కనిపిస్తోంది. ఇది రైతుకు , అనుభవ జ్ఞానం, ఆధునిక విజ్ఞానం సమన్వయంతో ముందడుగు వేయడానికి



దోహదపడుతోంది. ఎందుకు అవసరం కృత్రిమ మేధస్సు వ్యవసాయానికి ? రోజుల్లో రైతు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు: వాతావరణ మార్పుల వల్ల పంట నష్టాలు అధిక పెట్టుబడి ఖర్చులు అనిశ్చితమైన మార్కెట్ పరిస్థితులు పంటలపై ముందస్తు సమాచారం, సలహాల లేమి వంటి ప్రధాన సమస్యలు రైతులు సాగులో ఎదుర్కొంటున్నారు ఈ సవాళ్లను ఎదుర్కొనే ప్రయత్నంలో సాంకేతికత. కృత్రిమ మేధస్సు రైతుకు ఎంతో దోహదపడుతాయి భవిష్యత్తు వాతావరణ అంచనాలు మట్టిలో పోషకాల విశ్లేషణ తెగుళ్ళు, వ్యాధుల గుర్తింపు పంటల ఆరోగ్యం పర్యవేక్షణ నీటి యాజమాన్యం మార్కెట్ ధరల విశ్లేషణ ఇవన్నీ కచ్చితత్వంతో రైతుకు ముందస్తుగానే సులభంగా, చేరవేసే పరిస్థితిని ఏ ఐ కల్పిస్తుంది ఏ ఐ వ్యవసాయానికి తోడ్పడుతున్న ముఖ్య రంగాలు వాతావరణ విశ్లేషణ ఏ ఇ ఆధారిత పరికరాలు వర్షపాతం, ఉష్ణోగ్రత, వాతావరణంలోని తేమ, లాంటి ఎన్నో అంశాలను శాస్త్రీయంగా అంచనా వేస్తాయి. దీని ద్వారా: సాగు కాలాన్ని నిర్ణయించటం నీటి నిర్వహణలో ముందస్తు చర్యలు విపత్కర వాతావరణానికి ముందుగానే తగిన ఏర్పాట్లు మట్టి విశ్లేషణ స్మార్ట్ సెన్సార్లు, ఏ ఐ పద్ధతుల ద్వారా మట్టిలో పోషకాల స్థాయిని గుర్తించి, దానికి అనుగుణంగా పంట ఎంపిక చేయడం ద్వారా దిగుబడిని పెంచుకోవచ్చు, పెట్టుబడులు తగ్గించుకోవచ్చు పురుగులు, తెగుళ్ల గుర్తింపు ఏ ఐ ఆధారిత మొబైల్ యాప్‌లు (ఉదా: ప్లాంటెక్స్) మొక్కల ఫోటోను విశ్లేషించి తెగుళ్ళ, వ్యాధులపై తక్షణ సమాచారాన్ని అందిస్తాయి, తద్వారా త్వరితగతిన నివారణ చర్యలు చేపట్టవచ్చు పంటల ఆరోగ్యం విశ్లేషణ డ్రోన్ల ద్వారా తీసిన చిత్రాలను ఏ ఐ విశ్లేషించి మొక్కల నీటి అవసరం, పోషక లోపాలు గుర్తించి, సరైన పరిష్కారాలు అందిస్తుంది. మార్కెట్ ధరల అంచనాలు గతపు ధరల డేటా ఆధారంగా ఏ ఐ భవిష్యత్తులో వచ్చే ధరలపై అంచనాలను చూపిస్తుంది. ఇది రైతుకు ముందస్తుగా మార్కెటింగ్ వ్యూహాన్ని రూపొందించడంలో తోడ్పడుతుంది. అలాగే ఏ పంట వేస్తే మంచి ధరలు పొందవచ్చో ముందుగానే తెలుసుకోవచ్చు భారతదేశంలో ఇప్పటికే అందుబాటులో ఉన్న ఏ ఐ సేవలు (క్రాపిన్, ఫసల్, దేహత్, అగ్రి నెక్స్ట్ లాంటి కొన్ని దేశీయ సంస్థలు ఏ ఐ ఆధారిత వ్యవసాయ సేవలను ఇప్పటికే రైతులకు అందిస్తున్నాయి. ఇస్రో ఉపగ్రహ దృశ్యాల ఆధారంగా పంటల పర్యవేక్షణ గూగుల్ ఎర్త్ ఇంజన్, ఐ బి యం వాట్సన్ లాంటి అంతర్జాతీయ టెక్నాలజీలు వ్యవసాయ రంగంలో వినియోగంలో ఉన్నాయి. బెంగళూరులోని సంస్థ అభివృద్ధి చేసిన 'కిసాన్ జిపిటీ' దేశీయ భాషల్లో కేంద్ర, రాష్ట్ర పథకాలపై పూర్తి సమాచారం అందిస్తోంది.

**ఏ ఐ వల్ల రైతుకు కొన్ని లాభాలు :**

- దిగుబడుల పెరుగుదల – సరైన సమాచారం ద్వారా ముందస్తు జాగ్రత్తలతో సాగులో అధిక దిగుబడులు పొందవచ్చు
- రసాయన వినియోగం తగ్గింపు %-% అవసరమైన సమయంలో అవసరమైన చోట మాత్రమే ఆగ్రి ఇన్పుట్స్ ఉపయోగించడం వలన పెట్టుబడి తగ్గించుకోవచ్చు
- పంట నష్ట నివారణ %-% వాతావరణ హెచ్చరికలతో ముందస్తు జాగ్రత్తలు తీసుకుని ముందుగానే పంట నష్ట నివారణ చర్యలు చేపట్టవచ్చు
- ఆర్థిక భద్రత %-% మార్కెట్ ధరల అవగాహన
- పరిసరాల రక్షణ %-% మట్టి, నీరు, జీవ వైవిధ్యం పరిరక్షణ చేపట్టవచ్చు

**కొత్త వంగడాల సృష్టిలో ఏ ఐ పాత్ర**

వాతావరణ మార్పుల నేపథ్యంలో కరువు, వరదలు పెరుగుతున్నాయి. వీటిని తట్టుకోగల బలమైన వంగడాల అవసరం పెరిగింది. జనరేటివ్ ఏ ఐ సాయంతో: కొత్త వంగడాల డిజైన్ వేగంగా చేయడం అధిక దిగుబడులు, వ్యాధుల నిరోధకత కలిగిన రకాలను అభివృద్ధి చేయడం జన్యు సమాచారం ఆధారంగా తగిన మార్పులు సూచించడం జరుగుతుంది ముందున్న సవాళ్లు గ్రామీణ రైతులకు సాంకేతిక పరిజ్ఞానం లోపం ఏ ఐ సేవల ఖర్చు ఎక్కువగా ఉండడం గ్రామాల్లో ఇంటర్నెట్, స్మార్ట్‌ఫోన్ లాంటి మౌలిక వసతుల కొరత స్థానిక భాషల్లో ఏ ఐ సేవలు అందుబాటులో లేకపోవడం కృత్రిమ మేధస్సు(ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్)అనేది కేవలం సాంకేతిక సాధనం మాత్రమే కాదు , రైతు కష్టానికి విలువను చేకూర్చే మార్గం. ఇది మట్టిని చూడగలిగే మెదడు, పంటను అంచనా వేయగలిగే దృష్టి మార్గం . కృత్రిమ మేధస్సు అనేది రైతుకు ప్రత్యామ్నాయం కాదు అది కేవలం రైతు కష్టాన్ని సులభతరం చేయడానికి తోడుగా నిలిచే ఒక సాధనం .ఏ ఐ ని భవిష్యత్తు ధాన్యాగారంగా భావించి రైతుకు చెరువులో ఉంచాలి అప్పుడే రైతు ఆర్థికంగా ఉన్నత స్థితిలోకి చేరుకోగలడు.. రైతు ఆర్థికాభివృద్ధే దేశాభివృద్ధికి ఆరంభం జి. అజయ్ కుమార్ వ్యవసాయ నిపుణులు

# అభివృద్ధి పనులను పరిశీలించిన నాయకులు



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** పట్టణ పరిధిలోని 10, 11వ వార్డులు కేశవ నగర్, గుడిసెల కాలనీలలో గురువారం కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి అభివృద్ధి పనులను పరిశీలించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో కల్వకుర్తి పట్టణం శరవేగంగా అభివృద్ధి జరుగుతోందని వారు తెలిపారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు, నూతన వైరింగ్ పనులను పరిశీలించారు. పనులు నాణ్యతగా వేగవంతంగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చిన్న, నాయకులు నాని యాదవ్, జమ్ముల శ్రీకాంత్, పాండు రంగా రెడ్డి, సుభాని, పడకంటి వెంకటేష్, శేఖర్, శివ తదితరులు ఉన్నారు.

# చిన్న మొత్తం భీమాతో వినియోగదారుడికి ధీమా

**ఎస్ బి ఐ రీజనల్ మేనేజర్ కె శివ కృష్ణ బాబు**

**చిట్యాల క్రైమ్ మిర్రర్ :** చిన్న మొత్తం భీమా ను కట్టినట్లయితే వినియోగదారుడు ధీమా గా ఉండొచ్చని ఎస్బిఐ రీజినల్ మేనేజర్ కే శివ కృష్ణబాబు అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తికి చెందిన పల్లపు వెంకన్న ఎస్బిఐ లో రూ. 1000 ప్రమాద భీమా పాలసీ ని కట్టారు. గత ఏడాది వట్టిమర్తి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం లో మృతి చెందారు. అయన పేరిట భీమా పాలసీ ఉండటం తో రూ. 20 లక్షల ప్రమాద భీమా మంజూరైనది. దానికి సంబంధించిన చెక్కును గురువారం చిట్యాల ఎస్బిఐ శాఖలో మృతుడి భార్య ముత్తమ్మ, కుమారుడు మహేష్ లకు రీజనల్ మేనేజర్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఎదో పనిమీద వెళుతుంటామని భీమా పాలసీ లేక ప్రమాద భీమా పాలసీ ని తీసుకున్నట్లయితే ప్రమాదవశాత్తు అనుకోని ప్రమాదం జరిగితే భీమా ఉన్నవారికి ప్రమాద భీమా వర్తిస్తుందన్నారు. దాంతో భీమా కలిగిన వ్యక్తి ప్రమాద భీమా డబ్బులు మంజూరవుతాయన్నారు. రూ. 1000 ప్రమాద భీమా కడితే రూ. 20 లక్షల భీమా వర్తిస్తుందని, వెంకన్నకు కూడా మంజూరైనాయని తెలిపారు. పాలసీ తీసుకున్న వెంకన్న ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. ఆర్థికంగా వెనుకబడటం తో భీమా సొమ్ము ఎంతగానో ఉపయోగపడిందన్నారు. రూ. 1000 తో రూ. 20లక్షలు, రూ. 2000లతో రూ. 40 లక్షల భీమా వర్తిస్తుందని చిన్న మొత్తం తో భీమా పాలసీ తీసుకుంటే కుటుంబానికి ధీమా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు భీమా పాలసీని తీసుకోవాలని దాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమ బ్యాంకు వినియోదారులకు కూడా ప్రమాద భీమా పాలసీని తీసుకోవాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో చిట్యాల ఎస్బిఐ మేనేజర్ ఎల్ దేవి వరప్రసాద్, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, సిబ్బంది మహేందర్, ఆశ, శ్రీనివాస్, ఆకాష్, ప్రవీణ్, శ్రీకాంత్, లక్ష్మి పాల్గొన్నారు.



# కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి కృషి చేయాలి: వెంకటేశ్వర్లు



**కోదాడ మే 29 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ: కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూర్యాపేట జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు పట్టణంలోని స్థానిక సిపిఐ కార్యాలయంలో గురువారం మండల నాలుగో మహాసభలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు ప్రజా సంఘాలను బలోపేతం చేసినట్లయితే మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేసుకునే అవకాశం ఉందని తెలిపారు, త్వరలో రానున్న స్థానిక ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ విజయం సాధించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అర్హులైన నిరుపేదలకు అందించాలని అలాగే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాన్ని లబ్ధిదారులకే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు ల నిర్మాణాన్ని చేపట్టి లబ్ధిదారులకు అందజేయాలని కోరారు భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ మహాసభలు పంజాబ్ రాష్ట్రంలోని చండీగర్ రాష్ట్ర మహాసభలు రంగారెడ్డి జిల్లా మేడ్చల్ లోను జిల్లా మహాసభలు సూర్యాపేటలోనూ జరుగుతాయని ఈ సభలకు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు అనంతరం కోదాడ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల కార్యదర్శిగా బత్తినేని హనుమంతరావు సహాయ కార్యదర్శిగా పోతురాజు రాజేశ్వరరావు ఏడుగురిని కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు పోతురాజు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు పట్టణ అధ్యక్షులు యస్ కె లతీఫ్ ఏ ఐ టు యు సి ప్రాంతీయ నాయకులు పోతురాజు సత్యనారాయణ గొట్టిముక్కల కోటి నారాయణ మాతంగి ప్రసాద్ ,గోసు నగేష్ సిపిఐ నాయకులు పాల్గొన్నారు

# బాబుల్‌రెడ్డినగర్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో అధికారులు విఫలం

- మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్





**గండిపేట్(క్రైం మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బాబుల్‌రెడ్డినగర్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ అన్నారు. శుభోదయం మైలార్‌దేవ్‌పల్లి కార్యక్రమంలో భాగంగా బాబుల్‌రెడ్డినగర్‌లో బీఆర్ఎస్ నాయకులు పర్యటించారు. ఆయన మాట్లాడుతూ రోడ్ల మధ్యలో నోరు తెరుచుకున్న మూతలు లేని మ్యాన్‌హోల్స్ ప్రాణాలు తీసే విధంగా ప్రమాదభరితంగా ఉన్నాయన్నారు. ఎక్కడ చూసినా దుర్గంధంతో నిండిపోయి ఉందన్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు సైతం ఎలాంటి కంచెలు లేవన్నారు. కరెంటు స్తంభాలు పడిపోకుండా తాడుతో కట్టి ఉన్నాయన్నారు. ఆరు మాసాల క్రితం స్వయంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అధికారులతో కలిసి బాబుల్‌రెడ్డినగర్‌లో పర్యటించారన్నారు. పర్యటనలో భాగంగా దేవుడు వరమిచ్చిన పూజారి కనికరించలేదు అన్నట్లు స్వయంగా ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేసిన బాబుల్‌రెడ్డినగర్‌ని పట్టించుకోని అధికారులు ఇప్పటికైనా విద్యుత్ అధికారులు కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్లను ఇతర ప్రాంతాలకు తరలించాలని, పాతకాలం నాటి విద్యుత్ స్తంబాలను తొలగించి వాటి స్థానంలో సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు, కాంట్రాక్టర్లు ప్రణాళిక లేకుండా ఇష్టానుసారంగా బాబుల్‌రెడ్డినగర్‌లో అడ్డదిడ్డంగా రోడ్లను వేశారన్నారు. ఆ రోడ్లు దేనికి ఉపయోగకరంగా లేకుండా మారాయన్నారు. ఆరు మాసాల క్రితం తవ్విన మట్టి కుప్పలను తొలగించకపోవడంతో అవి రోడ్ల మధ్యనే ఉండిపోయి వాహనాదారులకు ఇబ్బందులు తెచ్చిపెడుతున్నాయన్నారు. రోడ్లు లక్షలు, కోట్లు ఖర్చు పెడుతున్నప్పటికి ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లేకుండా కాంట్రాక్టర్లు మధ్య రాత్రిల్లో ఇష్టానుసారంగా నాసిరకం రోడ్లు వేసి చేతులు దులుపుకోని వెళ్లిపోతున్నారని ప్రజలు మండిపడుతున్నారన్నారు. ఇప్పటికైనా నాసిరకంగా పనులు చేస్తున్న, మొండికేసిన కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలన్నారు. ఈ కార్యాక్రమంలో యూత్ అధ్యక్షుడు రాఘవేందర్‌యాదవ్, సోమ శ్రీనివాస్‌గుప్తా, మైసిరెడ్డి, ఎల్లకాడి సూర్యం, చిరంజీవి, జి.రాజు, హనుమంతు, కార్తీక్, వెంకటరమణ, ఉప్పల్ శ్రీను, అశోక్‌కుమార్, భూదేవి, సరిత, మహేష్, అరుణ్‌రెడ్డి, కిషోర్, సందీప్, సునీల్, రాజ్‌కుమార్, రవి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల శ్రేయస్సు కోసం అన్ని విధాలుగా ముందుంటాం

- గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్‌ముదిరాజ్
- రూ.17.50 లక్షలతో మార్కెట్ యార్డులో 92 సీసీ కెమెరాల ప్రారంభం



**గండిపేట్(క్రైం మిర్రర్):** రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్‌లో తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్‌ముదిరాజ్ అన్నారు. గురువారం మార్కెట్‌లో 17.50 లక్షలతో 92 సీసీ కెమెరాలను ఓపెనింగ్ చేశారు. ఈ సందర్భంగా తలారి మల్లేష్ మాట్లాడుతూ రైతులకు, వినియోగదారులకు ఎల్లప్పుడూ మంచి జరిగేలాగా చేయడం కోసం ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. దీన్ని వల్ల మార్కెట్ యార్డులో జరిగే అక్రమాలను, దొంగతనాలను అరికట్టవచ్చని తెలిపారు. పాలకవర్గం, ప్రభుత్వం ఎల్లప్పుడు రైతుల శ్రేయస్సు కోసం అన్ని విధాలుగా ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ మున్వర్, ట్రాఫిక్ ఏసీపీ ధనలక్ష్మీ, కమిటీ వైస్ చైర్మన్ కావాలి చంద్రశేఖర్, ట్రాఫిక్ సీఐ అంజయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ గుడిమల్కాపూర్ పాలనవర్గం సభ్యులు ఎల్.శ్రీనివాస్, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.





# అక్రమంగా తరలిస్తున్న ఆవుల పట్టివేత

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని తంగడిపల్లి ఎక్స్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా టాటా ఇంట్రా మినీ డీసీఎం నెంబర్ టీఎస్ 29 టిబి 9291 లో ఆవులు కనిపించాయని, ఆరా తీయగా.. వాటికి ఎలాంటి అనుమతి లేదని గుర్తించమన్నారు. కోదాడ సంత నుండి హైదరాబాద్ కు అక్రమంగా తరలిస్తున్న(11) ఆవులను బహుదూర్‌పురాలోని స్లాటర్ హౌస్‌కు తరలిస్తున్నట్లుగా నిందితులు తెలిపారన్నారు. పశువులను హైదరాబాద్ లోని గోషాలకు తరలించమన్నారు. పశువులను క్రూరంగా తాళ్లతో కట్టి వేయడంతో పాటు పశువులకు ఆహారం, నీరు అందించకుండా రవాణా చేస్తున్నట్లు తెలిపారు. నిందితులు వాహన డ్రైవర్ డ్రైవర్ 1) షేక్ అఫీఫ్ (26) కోదాడ, 2) శ్రీకొండ వీర కృష్ణ, (20) కోదాడ, 3) కుంభజాడ సాయి (28) కోదాడ కు చెందిన వారిగా గుర్తించి వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మన్మథ కుమార్ తెలిపారు.

# రాజీ మార్గమే – రాజ మార్గం

- అందరికి న్యాయం- అందుబాటులో న్యాయం
- లోక్ అదాలత్ ను సద్వినియోగపరుచుకోవాలి
- జాతీయ లోక్ అదాలత్, చెక్ బౌన్స్ కేసుల పరిష్కార ప్రత్యేక లోక్ అదాలత్
- చౌటుప్పల్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** రాజీ మార్గమే రాజ మార్గమని, ఒక కేసులో రాజీ పడటం వల్ల ఇరువర్గాలు ఆ కేసులో గెలిచినట్లేనని జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్, చెక్ బౌన్స్ కేసుల పరిష్కార ప్రత్యేక లోక్ అదాలత్ సమావేశాన్ని కోర్టు హాల్లో గురువారం నిర్వహించారు. చౌటుప్పల్, నారాయణపురం , పోచంపల్లి, చౌటుప్పల్ ట్రాఫిక్ పోలీస్ వారితో సమావేశం నిర్వహించారు. చౌటుప్పల్ కోర్టు ప్రాంగణములో కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ బెంచి 2025 జూన్ 14 వరకు ప్రతిరోజు నిర్వహించబడుతుందని తెలిపారు. లోక్ అదాలత్ సంబంధించి తగు సూచనలు చేస్తూ దానికి తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ వారిని ఆదేశించారు.

**రాజీచేసుకోదగిన అన్ని క్రిమినల్ కేసులు**

చెక్ బౌన్స్ కేసులు, ట్రాఫిక్ చలానా కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, ఎక్సైజ్ కేసులు, అన్ని రకాల సివిల్ కేసులు కోర్టు వరకు రాకుండా ఉన్న బ్యాంకు, చిట్ ఫండ్, టెలిఫోన్ సంస్థల బాకీ వివాదాలు ప్రి లిటిగేషన్ కేసులు పెండింగులో ఉన్న కేసులును కూడా పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర పరిష్కారంతో అప్పీలు లేని తీర్పును పొంది సమయాన్ని, డబ్బును ఆదా చేసుకోవచ్చునని జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి తెలిపారు.





# ప్రైవేట్ స్కూల్స్‌లో ఫీజుల దోపిడిని అరికట్టాలి

- అనుమతి లేని స్కూల్‌లపై చర్యలు తీసుకోవాలి
- టీఎస్ఎస్‌వో రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనివాస్

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రైవేటు స్కూల్‌లలో ఫీజుల దోపిడిని అరికట్టాలని, అనుమతి లేని స్కూల్స్‌పై చర్యలు తీసుకోవాలని టీఎస్ఎస్‌వో రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనివాస్ అన్నారు. ఆరాంఘర్‌లోని రంగారెడ్డి జిల్లా టీఎస్ఎస్‌వో కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాలు, బట్టలు, పెన్నులను విద్యా సంవత్సరం ప్రారంభమైతున్న సమయంలో విచ్చలవిడిగా దందాను కొనసాగిస్తారన్నారు. వాటిపై చర్యలు తీసుకునే విధంగా దానిపైన వెంటనే టాస్క్ ఫోర్స్ వేసి ప్రైవేట్ స్కూల్‌లను తనిఖీ చేయాలన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలను మభ్యపెట్టి లక్షల రూపాయలు ఫీజులను దోచుకుంటున్న ప్రైవేటు పాఠశాలలను గుర్తించి వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్, టీఎస్ఎస్‌వో రాష్ట్ర కోఆర్డినేటర్ కర్రే సుదర్శన్, టీఎస్ఎస్‌వో రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జీ మీసాల వర్షిత్, రాష్ట్ర నాయకులు సుధాకత్, సంపత్, గడ్డం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అగ్నిప్రమాదాలపై అవగాహన పెంచుకోవాలి

- రాజేంద్రనగర్ ఫైర్ స్టేషన్ ఆఫీసర్ చంద్రనాయక్

**గండిపేట్(క్రైం మిర్రర్):** అగ్ని ప్రమాదాలపై ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని రాజేంద్రనగర్ ఫైర్ స్టేషన్ ఆఫీసర్ చంద్రనాయక్ తెలిపారు. శివరాంపల్లి కేన్ వర్త్ అపార్ట్‌మెంట్‌లో సముదాయాలలో రాజేంద్రనగర్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ చంద్రనాయక్ ఆధ్వర్యంలో ప్రజలకు అగ్నిమాపక అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాక్ డ్రిల్ నిర్వహించి ప్రజలకు అగ్నిప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.





# నీటి కనెక్షన్‌లు ఉన్నా ట్యాంకర్ల మీద ఆధారపడాల్సిందే

- మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ

**గండిపేట్(క్రైం మిర్రర్):** మణికొండ మున్సిపాలిటీలో ప్రజలకు నీటి కనెక్షన్‌లు ఉన్నా వాటిని నీరు మాత్రం రావడని, ట్యాంకర్ల మీదే ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడుతుందని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట ప్రజా సమస్యలు తెలుసుకుంటూ అల్కాపూర్ టౌన్‌షిప్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షలు పోసి మంచినీటి కనెక్షన్‌లు తీసుకోని చివరకు ప్రతినిత్యం ట్యాంకర్ల మీదే ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడిందని, ట్యాంకర్లకు వేలకు వేలు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. స్పోర్ట్స్ పార్కులో నిర్మించిన 2.5 ఎంఎల్‌డి మంచినీటి రిజర్వాయర్ ప్రారంభోత్సవం కేవలం కాగితాలకే పరిమితమై మంచినీటి వసతి కోసం ఎన్నో ఆశలు పెట్టుకున్న ప్రజానీకానికి మంచినీరు అన్నది కంటి తుడుపు చర్యగానే మిగిలిందన్నారు. మంచినీటి కనెక్షన్ కోసం హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ ఆక్ట్ ప్రకారం అవసరం లేకున్నను వాల్వులు పేరుతో వేలకు వేలు కట్టించుకోని నెలలు తరబడి కనెక్షన్ ఇవ్వకుండా మీనమేషాలు లెక్కించడం శోచనీయమన్నారు. గతంలో ఉన్న అధికారులు సాంకేతిక పరంగా ఒక ఇంచ్ కనెక్షన్ ఇవ్వాల్సిన చోట ఇవ్వడం కుదరదని, అర్థ ఇంచు కనెక్షన్లు మాత్రమే ఇచ్చి నీటి



సరఫరా చేయడం జరుగుతుందన్నారు. అల్కాపూర్ టౌన్‌షిప్‌లో నీటి సరఫరా జరుగుతున్న విధానంపై సమగ్ర విచారణ జరగవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అధికారులు తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కుంబగళ్ల ధనరాజ్, ప్రధాన కార్యదర్శి గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి, గోరుకంటి విఠల్, సంగం శ్రీకాంత్, రాజేంద్రప్రసాద్, భానుచందర్, బాబు, సుమనళిని, షేక్ ఆరిఫ్, ఆరిఫ్ మొహమ్మద్, చెరుకూరి బాలాజీ, కందడ ప్రవీణ్, యాలాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రకుంట చెరువులోకి వర్షం నీరు చేరేలా అభివృద్ధి పనులు

- బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి

**గండిపేట్(క్రైం మిర్రర్):** ఎర్రకుంట చెరువును అధునాతన పద్ధతిలో అభివృద్ధి పరచడం జరిగిందని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం హైదర్షాకోట్ శాంతినగర్ రోడ్డు పనులు, స్పీడ్ బ్రేకర్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదర్షాకోట్ శాంతినగర్ రోడ్డుపై వృథాగా వర్షంనీరు వెళ్లకుండా నీటిని ఎర్రకుంట చెరువులోకి చేరేటట్టు అభివృద్ధి పనులను వేగవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం వర్షం నీటితో ఎర్రకుంట నిండుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పనులకు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, మున్సిపల్ కమీషనర్ శరత్‌చంద్రలు ఎంతో సహకరించారన్నారు. ఈ సందర్భంగా వారికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 16వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పుష్పశ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకుడు



టింకురెడ్డి, మాజీ ఎంపీటీసీ సంతోష్‌ముదిరాజ్, లక్ష్మీనగర్ కాలనీ ప్రెసిడెంట్ రవికాంత్‌రెడ్డి, భాగ్యనగర్ కాలనీ ప్రెసిడెంట్ పి.ఎస్.గోపాలాచారి, సెక్రటరీ విశ్వనాథం సురేందర్, కాలనీ వాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ పట్టణం టూ టౌన్ పరిధిలో కార్డెన్ అండ్ సెర్చ్.

- సరియైన పత్రాలు లేని 118 వాహనాలు, అక్రమంగా నిల్వ ఉంచిన 220 లీటర్ల మద్యం సీజ్
- అనుమానిత వ్యక్తుల సమాచారం సమీప పోలీస్ స్టేషన్ కు అందించాలి-ఎస్పీ శరత్ చంద్ర పవార్.

**నల్లగొండ ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):-** జిల్లాలోని మిర్యాలగూడ టూ టౌన్ పరిధిలోని, ప్రకాశ్ నగర్ కాలనీలో గురువారం తెల్లవారు జామున, జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఆదేశాలతో, డీఎస్పీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో, ఐదుగురు సీఐలు, 20 మంది ఎస్ఐలతో కలిపి, 280 మంది పోలీస్ సిబ్బంది, ఒక నార్కొటిక్ డాగ్ తో సోదాలు చేసారు. సరియైన పత్రాలు లేని 98 టూ విల్లర్ వాహనాలు, 16 ఆటోలు, 3 కార్లు, ఒక ఇసుక ట్రాక్టర్, 220 లీటర్ల మద్యాన్ని సీజ్ చేసి, ముగ్గురు రౌడీ షీటర్స్, ఇద్దరు అనుమానితుల్ని అదుపులోకి తీసుకున్నారు.. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా, అసాంఘిక కార్యకలాపాల కట్టడి కొరకు, పట్టణంలో కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. కాలనీల్లో, ఇంటి ప్రదేశాల్లో అనుమానితంగా ఎవరైనా కనబడితే, వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. కొత్తగా ఇండ్లకు కిరాయిలకు వచ్చే వారి పూర్తి వివరాలు తెలుసుకున్న



తరువాతే ఇండ్లు అద్దెలకు ఇవ్వాలని సూచించారు. నేరరహిత పట్టణంగా తీర్చి దిద్దడంతో పాటు, ప్రజలకు రక్షణ కల్పించుటకు జిల్లా పోలీసు యంత్రాంగం పని చేస్తుందన్నారు.. కాలనిలో ఏలాంటి సమస్యలు ఉన్నా తెలియజేయాలని అన్నారు. ముఖ్యంగా నేర నియంత్రణ కోసం సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో ముఖ్యమని, వాటిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎక్కడైనా గంజాయి సేవిస్తున్నట్లు, విక్రయించినట్లు కానీ, రవాణా చేస్తున్నట్లు కానీ, తెలిస్తే డయల్ 100 కానీ, పోలీసులకు కానీ సమాచారం ఇవ్వాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని చెప్పారు. జిల్లాలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా, నేర నియంత్రణకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు.. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాజశేఖర్ రాజు, సీఐలు సోమ నర్సయ్య, పియండి ప్రసాద్, మోతిరం, జనార్ధన్ గౌడ్, శ్రీను నాయక్, కరుణాకర్, ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..